క్లుప్తంగా

రోడ్డుకు మరమ్మతులు



మరమ్మతులు చేయిస్తున్న ఎస్సై విక్రమ్

దహెగాం: మండల కేంద్రం నుంచి లగ్గాం, పెంచికల్‌పేట్ ఎక్స్‌రోడ్డు వరకు ఉన్న బీటీ రోడ్డు గుంతలమయంగా మారడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో జిల్లా ఎస్పీ, కాగజ్‌నగర్ డీఎస్పీ ఆదేశాల మేరకు సోమవారం ఎస్సై విక్రమ్ ఆధ్వర్యంలో రోడ్డుకు మరమ్మతులు చేయించారు. రోడ్డుపై ఏర్పడ్డ గుంతలలో మొరం పోయించారు. కార్యక్రమంలో ఏఎస్సై ప్రకాశ్, సిబ్బంది ఉత్తం తదితరులు పాల్గొన్నారు.

'కుష్ఠు'పై అవగాహన



అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

వాంకిడి: మండలంలోని ఖమాన గ్రామంలో డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ శ్యాంలాల్, కౌన్సిలర్ రాజేందర్ ఆధ్వర్యంలో సోమవారం కుష్ఠుపై అవగాహన కల్పించారు. వ్యాధిగ్రస్తులను పరీక్షించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. వ్యాధి బారిన పడిన వారు క్రమం తప్పకుండా మందులు వేసుకోవాలని, లేకపోతే అంగవైకల్యానికి దారి తీస్తుందని తెలిపారు. శరీరంపై ఎలాంటి మచ్చలు ఉన్నా ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికల్ ఆఫీసర్‌ను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో పెందూర్ రవిదాస్, సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ



మంజూరు పత్రాలతో లబ్ధిదారులు

వాంకిడి: మండలంలోని ఖమాన, వాంకిడి, కనర్గాం గ్రామ పంచాయతీలలో సోమవారం ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్నులె నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ పేదవానికి పక్కా ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. విడతల వారీగా అర్హుందరికి లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శులు పోషం, శివకుమార్, సామ్య, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు ప్రశాంత్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రేపు క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు ఎంపిక పోటీలు

ఆసిఫాబాద్‌రూరల్: క్రీడాపాఠశాలల్లో అడ్మిషన్ల కోసం జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఈ నెల 18న మండల స్థాయి ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఈవో సుభాష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 4వ తరగతి చదువుతున్న విద్యార్థుల మండలస్థాయి ఎంపిక పోటీలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఈ నెల 18 ఉదయం బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించే పోటీల్లో పాల్గొనాలని సూచించారు. వివరాలకు పీడీ విద్యాసాగర్ సెల్ నంబర్ 9949652746లో సంప్రదించాలని సూచించారు.

ప్రశాంతంగా స్పాట్ కౌన్సెలింగ్

ఆసిఫాబాద్‌రూరల్: జిల్లా కేంద్రంలోని పీటీజీ గురుకుల కళాశాలలో నిర్వహించిన స్పాట్ కౌన్సెలింగ్ ప్రశాంతంగా ముగిసినట్లు ప్రిన్సిపాల్ భద్రయ్య సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025-26 విద్యాసంవత్సరంలో ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూప్‌లో ఖాళీగా ఉన్న సీట్లకు గాను కౌన్సెలింగ్ నిర్వహించామని, 30 మంది కౌన్సెలింగ్‌కు హాజరుకాగా మెరిట్ ఆధారంగా సీట్ల భర్తీ చేసినట్లు తెలిపారు.

కిశోర బాలికలకు పౌష్టికాహారం పంపిణీ

దహెగాం: మండలంలోని గిరవెల్లి -1 అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం కిశోర బాలికలకు పౌష్టికాహారం అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి సుధారాణి మాట్లాడుతూ కిశోర బాలికలు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారన్నారు. పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటించాలని పేర్కొన్నారు. పాలు, పల్లిపట్టీ, బాలామృతం అందించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త రాపర్తి జ్యోతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

కాపువాడలో తీరని సమస్యలు

- అధ్వానంగా అంతర్గత రోడ్లు
- పారుతున్న మురుగునీరు
- ఇబ్బందులు పడుతున్న స్థానికులు



రోడ్డుపై పారుతున్న మురుగు నీరు

కాగజ్‌నగర్‌టౌన్: కాగజ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని వార్డు నంబర్ 6 కాపువాడ సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది. ఈ కాలనీలో సుమారు 200లకు పైగా కుటుంబాలు ఉన్నాయి. కాలనీకి ఆనుకుని రైల్వేస్టేషన్ ఉంది. ప్రతి నిత్యం ఈ కాలనీ గుండా ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. కాలనీల్లో అంతర్గత రోడ్లు, మురుగు కాలువలు అధ్వానంగా తయారయ్యాయి.

అస్తవ్యస్తంగా డ్రెయినేజీ..

కాలనీల్లో ప్రధానంగా డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. మురుగు నీరు ఎక్కడికక్కడే నిలిచిపోయి దుర్గంధం వెదజల్లుతోంది. అంతర్గత రోడ్లు పగుళ్లు తేలి గుంతలుగా మారాయి. కాలనీల్లో కుక్కలు, పందులు ఇళ్ల మధ్యలో తిరుగుతున్నాయి. ప్రధాన రహదారి పక్కన రోడ్డుపై కొన్ని నెలలుగా మురుగు నీరు ప్రవహిస్తుంది. కాలనీలో రోడ్లు కంకర తేలి, రోడ్లపై మురుగు నీరు నిలిచి ఉండడంతో ప్రయాణికులు, కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఏళ్లుగా సమస్యలు



కొన్నేళ్లుగా కాపువాడలో సమస్యలు ఉన్నాయి. కంకర తేలిన రోడ్లు, అస్తవ్యస్తంగా మురుగు కాలువలు ఉన్నాయి. ఈ కాలనీలోనే ఎమ్మెల్సీ, మాజీ ఎంపీపీ ఇళ్లు కూడా ఉన్నాయి. వారు కాలనీకి చుట్టం చూపుగా వచ్చి వెళ్తుంటారు. కానీ పట్టించుకోవడం లేదు. – మేరాజ్ హుస్సేన్, స్థానికుడు



పిచ్చిమొక్కలతో కూరుకుపోయిన కాలువ



డ్రెయినేజీ లేక రోడ్డు పక్కన నిలిచిన మురుగునీరు



మురుగు కాలువల్లో పేరుకుపోయిన చెత్త

స్థానిక ఎన్నికల్లో లబ్ధికే 'రైతుభరోసా'

- ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు

కాగజ్‌నగర్‌టౌన్: కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధిపొందడానికే రైతుభరోసా అందజేసి రైతాంగాన్ని మభ్య పెడుతుందని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు అన్నారు. సోమవారం ఎమ్మెల్యే నివాసంలో మాట్లాడుతూ నాలుగు విడతలుగా రైతుభరోసాను విడుదల చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందడానికే అందజేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఇవ్వకుండా ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందని, ప్రజలు గమనిస్తున్నారని, ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారన్నారు. రైతులు ఎక్కడికక్కడ రైతు వేదికల్లో అధికారులను, కాంగ్రెస్ నాయకులను నిలదీయాలన్నారు. భారతీయ జనతాపార్టీ శాసనసభాపక్షం తరపున వానాకాలం రైతు భరోసా విడుదల కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నామని తెలిపారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు సోమవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం బీజేపీ నాయకులు కాగజ్‌నగర్ పట్టణంలోని ఆయా వార్డుల్లోని 12 మందికి రూ.4,61,500 విలువ గల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు శివ, ఉపాధ్యక్షుడు సదానందం, ఎస్సీ మోర్చ చిప్పకుర్తి శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి చేరాల శ్రీనివాస్, సీనియర్ నాయకుడు గజ్జెల లక్ష్మణ్, కొండు తిరుపతి, మాజీ కౌన్సిలర్ సునీల్, మాలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నికొడె అర్జున్, కార్యకర్తలు ప్రశాంత్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే హరీశ్‌బాబు

బెజ్జూర్‌లో..

బెజ్జూర్: సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన చెక్కులను బీజేపీ నాయకులు లబ్ధిదారులకు సోమవారం పంపిణీ చేశారు. మండలంలోని కొలనుపాక శశిధర్, కజ్జకారి అఖిల, పేదం శివరాం, శంకరయ్య, శంభు నారాయణ, పార్వతిలు ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకొని ఎమ్మెల్యే ద్వారా సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. దీంతో లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను సిర్పూర్ ఎమ్మెల్యే హరీశ్‌బాబు ఆదేశాల మేరకు నేరుగా ఇంటికి వెళ్లి లబ్ధిదారులకు అందజేశారు. బీజేపీ నాయకులు జాడి దిగంబర్, వసీ ఉల్లాఖాన్, కొరితే తిరుపతి, అన్నారం తిరుపతి, సామల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పీఆర్‌పీ వెంటనే ఇప్పించాలి

రెబ్బెన: పెండింగ్‌లో ఉన్న పర్ఫార్మెన్స్ రిలేటెడ్ పే (పీఆర్‌పీ)ని వెంటనే ఇప్పించాలని బెల్లంపల్లి ఏరియా కోల్‌మైన్స్ ఆఫీసర్స్ అసోషియేషన్ ఆఫ్ ఇండియా నాయకులు కోరారు. సోమవారం గోలేటి టౌన్‌షిప్‌లోని జీఎం కార్యాలయంలో ఏరియా జనరల్‌మేనేజర్ విజయ భాస్కర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. నాయకులు మాట్లాడుతూ ఈనెల 24లోగా పీఆర్‌పీ అందించేలా ఒత్తిడిని తీసుకొచ్చేందుకు నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉద్యోగ సంఘం నాయకులు రమేశ్, మధుకుమార్, ఉజ్వల్‌కుమార్, రవికుమార్, మురళీ మోహన్, అధికారులు పాల్గొన్నారు.

నీటిని పొదుపుగా వాడుకోవాలి



మంచినీటి సరఫరా ప్రారంభిస్తున్న జీఎం

రెబ్బెన: గోలేటి టౌన్‌షిప్‌లోని కార్మిక కుటుంబాల కోసం ఏర్పాటు చేసిన సురక్షిత మంచినీటిని ఏరియా జీఎం విజయ భాస్కర్ రెడ్డి సోమవారం గోలేటిలో ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని సూచించారు. గోలేటిలోని కార్మిక కుటుంబాలకు గతంలో మూతబడిన గనుల నుంచి నీటిని శుద్ధిచేసి సరఫరా చేశామన్నారు. కార్మిక కుటుంబాలకు సురక్షిత మంచినీటిని అందించేందుకు ఫిల్టర్ బెడ్ సమీపంలో నూతనంగా ఐదు బోరుబావులు తవ్వించి వాటి ద్వారా ఫిల్టర్‌బెడ్‌లో నీటిని శుద్ధి చేసి సరఫరా చేయనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ఫిల్టర్‌బెడ్‌ను పరిశీలించారు. కార్మిక కుటుంబాలు నీటిని వృథా చేసుకోకుండా పొదుపుగా వాడుకోవాలన్నారు. ఈ సందర్భంగా నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సివిల్ అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ గోలేటి బ్రాంచి కార్యదర్శి ఎస్.తిరుపతి, ఇన్‌చార్జి ఎస్వోటూజీఎం ఉమాకాంత్, అధికారుల సంఘం నాయకులు ఉజ్వల్‌కుమార్, సివిల్ డీజీఎం ఎస్‌కే మదీనా భాషా, వర్క్‌షాప్ డీజీఎం కృష్ణమూర్తి, ఫైనాన్స్ మేనేజర్ రవికుమార్, ఏరియా సర్వే అధికారి అఫ్సర్ పాషా, పర్చేస్ అధికారి రవికుమార్, సీనియర్ పర్సనల్ అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు



రైతుల వద్ద నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

కౌటాల: భూ భారతి కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని కనికి, కౌటాల గ్రామాల్లో అధికారులు రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ప్రమోద్ మాట్లాడుతూ రైతుల భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసిందని తెలిపారు. రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రెవెన్యూ సదస్సులో రైతులు తమ భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ నెల 18వ తేదీలోగా రెవెన్యూ సదస్సులు ఉంటాయన్నారు. నేడు మండలంలోని నాగేపల్లి, కౌటాల గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సదస్సు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఫీజుల దోపిడీ నియంత్రించాలి

ఆసిఫాబాద్‌రూరల్: విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి ఫీజుల దోపిడీ నియంత్రించాలని సోమవారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో కలెక్టర్ వెంకటేశ్ దోత్రేకు వినతిపత్రం అందజేశారు. పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రైవేట్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించాలన్నారు. సమీర్, హరీశ్ పాల్గొన్నారు.

గిరిజనుల అభివృద్ధికి 'పీఎం జుగా'

తిర్యాణి: గిరిజనుల సమగ్ర అభివృద్ధికి పీఎం జుగా పథకం అమలు పరుస్తున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రమాదేవి అన్నారు. సోమవారం మండలంలోని దేవాయిగూడ గ్రామంలో పీఎం జుగా పథకంపై ఆదివాసీలకు అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ పీఎం జుగా పథకాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఆర్పీ యశ్వంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

'పోల్‌ట్యాక్స్ విధానం రద్దు చేయాలి'

ఆసిఫాబాద్అర్బన్: నూతనంగా అమలుపరుస్తున్న పోల్‌ట్యాక్స్ విధానాన్ని రద్దు చేయాలని కేబుల్ టీవీ, ఇంటర్నెట్ ఆపరేటర్ల జేఏసీ ముఖ్య సలహాదారులు అల్లూరి లోకేష్, టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్‌లు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో బీజేపీ నాయకుడు అరిగెల నాగేశ్వర్‌రావ్‌తో కలిసి కలెక్టర్ వెంకటేశ్ దోత్రె, సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబులకు వినతిపత్రాలు సమర్పించారు. కేబుల్ టీవీ, ఇంటర్నెట్ ఆపరేటర్ల జేఏసీ సలహాదారుడు మనోహర్, జేఏసీ కన్వీనర్ సాజిద్, సభ్యులు సత్యనారాయణ, అశోక్ గౌడ్, దాసరి రాజు, చారి పాల్గొన్నారు.

'యోగాకు సమయం కేటాయించాలి'

రెబ్బెన: సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రతిఒక్కరూ యోగా సాధనకు కొంత సమయం కేటాయించాలని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ విజయ భాస్కర్‌రెడ్డి అన్నారు. కై రిగూడ ఓసీపీతోపాటు ఏరియా స్టోర్స్, వర్క్‌షాప్, గోలేటి సీహెచ్‌పీ, బెల్లంపల్లి ఏరియా ఆస్పత్రిలో సోమవారం యోగాపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గోలేటిలోని జీఎం కార్యాలయంలో ఉద్యోగులు, అధికారులతో కలిసి జీఎం యోగాసనాలు వేశారు. ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల ఆరోగ్యంపై యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. యోగాపై శిక్షణ అందించడంతోపాటు ఏటా యోగా దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోందని తెలిపారు. ఔషధాలతో నయం కాని ఎన్నో ఆరోగ్య సమస్యలకు యోగా పరిష్కారం చూపుతుందన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఏఐటీయూసీ నాయకులు బయ్యా మొగిళి, ఏరియా ఇంజినీర్ రామనాథం, ఇన్‌చార్జి ఎస్వోటూ జీఎం ఉమాకాంత్, అధికారుల సంఘం నాయకులు ఉజ్వల్‌కుమార్, సీనియర్ పర్సనల్ అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్‌లో భారీ వర్షం

కాగజ్‌నగర్‌టౌన్: కాగజ్‌నగర్ పట్టణంలో సోమవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఒక్కసారిగా ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కురిసిన వర్షానికి జనజీవనం అస్తవ్యస్తమైంది. ఈదురుగాలులు బలంగా వీయడంతో చిరు వ్యాపారులు ఇబ్బందులకు గురయ్యారు. మురుగు కాలువలు ఉప్పొంగి రోడ్లపైనే మురుగు నీరు ప్రవహించింది. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడడంతో పట్టణం చీకటిమయంగా మారింది.

రైతు వేదికల్లో 'రైతునేస్తం'



పెంచికల్‌పేట్: ఎల్కపల్లి రైతు వేదికలో పాల్గొన్న అధికారులు, రైతులు

పెంచికల్‌పేట్: మండలంలోని ఎల్కపల్లి రైతు వేదికలో సోమవారం నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో ఎంపీడీవో అల్బర్ట్, ఏవో మనీషా రైతులతో కలిసి పాల్గొన్నారు. ప్రభుత్వం రైతులకు అందిస్తున్న పథకాలను సీఎం రేవంత్‌రెడ్డి రైతు నేస్తం కార్యక్రమం ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో శ్రీవిద్య, రైతులు పాల్గొన్నారు.

కౌటాలలో..

కౌటాల: రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సోమవారం ప్రారంభించిన రైతు భరోసా పథకం ప్రారంభ కార్యక్రమాన్ని కౌటాల, సాండ్గాం, మొగడ్దగడ్ గ్రామాల్లోని రైతువేదిక భవనాల్లో అధికారులు, రైతులు వీక్షించారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సిద్దల దేవయ్య, సహకార సంఘం చైర్మన్ మాంతయ్య, ఏవో ప్రేమలత, తదితరులు పాల్గొన్నారు.



కాగజ్‌నగర్‌రూరల్: జంబుగ రైతు వేదికలో పాల్గొన్న సబ్ కలెక్టర్ శ్రద్ధాశుక్లా

కాగజ్‌నగర్ మండలంలో..

కాగజ్‌నగర్‌రూరల్: రాష్ట్ర ప్రభుత్వం రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా మండలంలోని జంబుగ, వంజీరి, దుర్గానగర్ రైతు వేదికలో రైతునేస్తం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా జంబుగ రైతువేదికలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ప్రారంభోత్సవంలో కాగజ్‌నగర్ సబ్‌కలెక్టర్ శ్రద్ధా శుక్లా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులు, వ్యవసాయశాఖ శాస్త్రవేత్తలను అనుసంధానం చేస్తూ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తుందని, ప్రతీ మంగళవారం నిర్వహించే వీడియో కాన్ఫరెన్స్‌లో రైతులు అడిగే ప్రశ్నలకు శాస్త్రవేత్తలు సమాధానాలు చెబుతారని, సాగులో ఎదురయ్యే సమస్యలను శాస్త్రవేత్తలతో మాట్లాడి పరిష్కరించుకోవాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మధుకర్, ఏవో రామకృష్ణ, ఎంపీడీవో కోట ప్రసాద్, ఏఈవో దుర్గాభవాని, సహకార సంఘం డైరెక్టర్ ధర్మి రాములు తదితరులు పాల్గొన్నారు.



బెజ్జూర్‌లో..

సోమవారం నిర్వహించిన రైతునేస్తానికి రైతులు కరువయ్యారు. అధికారుల ప్రచార లోపం కారణంగా కార్యక్రమానికి హాజరు కాలేకపోయారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రైతులు లేకుండా కొంత మంది నాయకులతో రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడమేంటని రైతులు ప్రశ్నిస్తున్నారు.

బెజ్జూర్‌లో..

బెజ్జూర్: మండలంలోని బెజ్జూర్, కుకుడా, ఊట్‌సారరంగపల్లి గ్రామాల్లోని రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం రేవంత్ రెడ్డి సందేశాన్ని విన్పించారు. వ్యవసాయ అధికారి నాగరాజు, కుక్కుడాలో తహసీల్దార్ రాంమోహన్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, బెజ్జూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ శ్రీవర్ధన్, భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షుడు బూస సారయ్య, ఏఈవోలు రత్నం మీనా, శ్రీధర్, రైతులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్ తరలించాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న మహిళలు, నాయకులు

కౌటాల: మండల కేంద్రంలోని శివలింగపూర్ కాలనీ సమీపంలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డును అక్కడి నుంచి తరలించాలని శివలింగపూర్ గ్రామస్తులు సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ డంపింగ్ యార్డులో చెత్తాచెదారం కాల్చివేయగా వచ్చే పొగతో శ్వాసకోశ వ్యాధుల బారిన పడుతున్నామని కాలనీవాసులు వాపోయారు. డంపింగ్ యార్డుతో ఇబ్బంది పడుతున్నామని, జనవాసాలకు దూరంగా డంపింగ్ యార్డు మార్చాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు లచ్చుబాయి, విమల, ముత్తక్క, తారా, చినక్క, రాజక్క, శాంత, బుచ్చక్క, తదితరులు పాల్గొన్నారు.

జీవో 49 వెంటనే రద్దు చేయాలి



దహెగాం: వినతిపత్రం అందజేస్తున్న నాయకులు



కౌటాలలో..

దహెగాం: కుమురం భీం జిల్లాను టైగర్ కన్జర్వేషన్ రిజర్వ్‌గా ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోను వెంటనే రద్దు చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు లగ్గామ దామోదర్ అన్నారు. సోమవారం బీజేపీ ఆధ్వర్యంలో జీవో 49 రద్దు చేయాలని స్థానిక తహసీల్దార్ మునవర్ షరీఫ్‌కు వినతిపత్రం అందజేశారు. ముందుగా జీవో ప్రతులను దహనం చేశారు. జీవోను వెంటనే రద్దు చే యాలని నినాదాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదివాసీల జిల్లా కుమురంభీం ఆసిఫాబాద్‌ను పులితో భయపెట్టడం సరికాదన్నారు. రద్దు చేసే వరకు బీజేపీ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు రాపర్తి ధనుంజయ్, నాయకులు పాల్గొన్నారు.

కౌటాల: కుమురం భీం జిల్లాను టైగర్ కన్జర్వేషన్ రిజర్వ్‌గా ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో బీజేపీ నాయకులు, ఆదివాసీలు వినతిపత్రం అందించారు. వారు మాట్లాడుతూ టైగర్ రిజర్వ్‌గా ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో 49తో గిరిజనులు, గిరిజనేతరులకు తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ప్రకటనను వెనక్కి తీసుకోకుంటే ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం 49జీవో ప్రతులను కాల్చి వేశారు. బీజేపీ మండలాధ్యక్షుడు కుంచాల విజయ్, మాజీ ఎంపీటీసీ దుర్గం మోతిరాం, నాయకులు బూర్ల రవీందర్, మధుకర్, తిరుపతి, వెంకటేశ్, అశోక్, నరేశ్, లక్ష్మి, బయక్క తదితరులు పాల్గొన్నారు.

తిర్యాణి: జిల్లాలో టైగర్ కన్జర్వేషన్ రిజర్వు ఏర్పాటు కోసం తీసుకొచ్చిన జీవో 49 వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం తహసీల్దార్ శ్రీనివాస్‌కు బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు సార రమేశ్ గౌడ్, నాయకులు పులి వెంకటేశ్, గాయంగి తిరుపతి, వల్క శ్రీధర్ తదితరులు ఉన్నారు.

సీపీఆర్‌పై అవగాహన



అవగాహన కల్పిస్తున్న పోలీసులు

కౌటాల: కౌటాల మండలం నాగేపల్లి గ్రామంలో పోలీసులు సోమవారం గ్రామస్తులకు సీపీఆర్ (కార్డియో పల్మనరీ రీసూసియేషన్) చేసే విధానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై విజయ్ మాట్లాడుతూ ఎవరైనా ఊపిరిరాడక ఛాతిలో నొప్పితో కిందపడితే వారికి వెంటనే సీపీఆర్ చేయాలన్నారు. చేతితో ఛాతిపై నొక్కితే ప్రాణపాయం నుంచే వ్యక్తిని రక్షించే అవకాశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.